**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 27 నవంబరు, 2020.**

## 60 లక్షల మంది దళిత విద్యార్థులకు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పుల పథకం పునరుద్ధరణకు సిపిఐ(యం) డిమాండ్

60 లక్షలమంది దళిత విద్యార్థుల పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిపులు కేంద్ర ప్రభుత్వం కోత పెట్టడాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. స్కాలర్‌షిప్పులను వెంటనే పునరుద్ధరించాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

కేంద్ర ప్రభుత్వం స్పాన్సర్ చేసే స్కీముల్లో ఒక స్కీము దళిత పోస్టు మెట్రిక్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులకు సంబంధించింది. ఇందులో 60% వాటా కేంద్రం భరిస్తుంది. దేశంలో 60 లక్షల మంది దళిత విద్యార్థులు పోస్టు మెట్రికల్ స్కాలర్ షిప్పులు సాలీన రూ.18 వేలు ఉపకారవేతనం పొందుతూ వచ్చారు. అనేక సంవత్సరాలుగా అములు జరుగుతూ వచ్చిన ఈ స్కీము ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ చర్యతో మూలనబడుతోంది. కేంద్రం తన వాటా 60% నుండి 10%నికి తగ్గించిన ఫలితంగా ఈ ఆర్థిక భారాన్ని భరించలేక 14 రాష్ట్రాలు ఈ పథకానికి 2017-18 నుండి స్వస్తి చెప్పడం ప్రారంభమైంది. దీనివల్ల 11,12 తరగతుల్లో ఉన్న పోస్టు మెట్రిక్ విద్యార్థులు స్కాలర్‌షిప్పులను కోల్పోతున్నారు. స్వాతంత్ర్యానంతర కాలంలో సామాజికంగా అణగారిన తరగతుల విద్యాభివృద్ధికోసం ప్రవేశపెట్టబడిన ఈ పథకం ప్రమాదంలో పడింది. కార్పొరేట్లకు ఎన్నో రకాల రాయితీలిచ్చే ఈ ప్రభుత్వం పేద దళిత విద్యార్థులు పొందే స్కాలర్‌షిప్పులకు కోత పెట్టడం గర్హనీయం. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఈ పథకాన్ని పునరుద్ధరించి 60 లక్షల మంది దళిత విద్యార్థులు పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్పులు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ కోరుతున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి